క్లుప్తంగా

ఆలయ వార్షికోత్సవం

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మతల్లి అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణ ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మనర్సింహ, జినుక నర్సింహ, బర్ల బాబురావు, నకిరేకంటి రవిందర్, కుర్మ నర్సింహ, కాట్రేగు సంజీవ, తలారి లింగస్వామి, నకిరేకంటి ఎల్లయ్య, తలారి శేఖర్ పాల్గొన్నారు.

వెంకటయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి



రామన్నపేట :వెంకటయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

రామన్నపేట : వెంకటయ్య ఆశయ సాధనకు కృషిచేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ అన్నారు. ఆదివారం వెంకటయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతం, క్రిష్ణ, జంగయ్య, రచ్చయాదగిరి, గంగాపురం వెంకటయ్య, ఐలాపురం నర్సింహ పాల్గొన్నారు.

పండుగలు ఐక్యతకు ప్రతీకలు

రామన్నపేట : గ్రామదేవతల పండుగలు ఐక్యతకు ప్రతీకలు అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ ఎస్పీ సుధీర్ ఆర్‌కే ఖాన్, ఏసీపీలు జోగుల నర్సయ్య, చెన్నయ్యలు బొడ్రాయివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు బత్తుల క్రిష్ణగౌడ్, గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, గుత్తా నర్సింహారెడ్డి, నంద్యాల భిక్షంరెడ్డి,జెల్ల వెంకటేశం, సాల్వేరు లింగం ఉప్పు ప్రకాష్, ఈశ్వరయ్య, నీల ఐలయ్య, బత్తుల వెంకటేశం,బత్తుల నవీన్ పాల్గొన్నారు.

పల్లెర్ల భిక్షపతికి నివాళి

భువనగిరి రూరల్ : సీపీఎం నాయకుడు పల్లెర్ల భిక్షపతి మృతదేహాన్ని ఆదివారం పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, మద్దూరి ఐలయ్య, బొల్లెపల్లి కుమార్, పల్లెర్ల అంజయ్య, కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, పాండాల మైసయ్య, బోడ ఆంజనేయులు, కల్లెం లక్షనర్సయ్య, కూకుంట్ల కృష్ణ, వడ్డెబోయిన వెంకటేష్, పల్లెర్ల వినోద్, రావుల పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం



భువనగిరి రూరల్ : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని బొల్లెపల్లిలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జున స్వామి భ్రమరాంబల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోద మల్లేశ్ గౌడ్, మాజీ సర్పంచ్ గోద శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కానుకుంట్ల కొండల్, కానుకుంట్ల బాబురావు, వీరస్వామి, బుచ్చిరెడ్డి, సందెల సుధాకర్, డాక్టర్ విజయ్ బార్గవ్, మోడెపు జీవన్ గౌడ్, మోడెపు శ్రీనివాస్, సురేష్ పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం గ్రామంలో శ్రీ భ్రమరాంభదేవి, మల్లికార్జున స్వామి దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం శ్రీ మల్లికార్జునస్వామి, భ్రమరాంభదేవిల కల్యాణ మహోత్సవా న్ని కనులపండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం అ గ్నిగుండాలను భక్తిపారవశ్యంతో నిర్వహించారు.

జెడ్పీ చైర్మన్ పూజలు..

జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీటీసీ రావుల శ్రీదేవి శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు పగిళ్ల స్వప్న రాంరెడ్డి, బాలెం మల్లేశ్‌యాదవ్‌లు, మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పగిళ్ల సుధాకర్‌రెడ్డి, దేవరపల్లి బుచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుర్రం ఆదిరెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, ముద్దం మల్లయ్య, గుర్రం అమరేందర్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, ప్రసాదం విష్ణు, ముద్దం సత్యం, ముద్దం శ్రీశైలం, మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలెం మల్లయ్య, మల్లారెడ్డి, బడే నరేశ్, ఆదిమూలం వెంకటేశ్, సత్తయ్య, విజయ్, బాల్‌రెడ్డి, పరమేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల కార్యాలయాల్లో ఆయా పార్టీల నేతలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలువురు ఉద్యమకారులను సన్మానించారు. అమర వీరులకు నివాళులర్పించారు.



ఆలేరులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట రూరల్ : జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు



భువనగిరిటౌన్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపై జాతీయ జెండా ఎగురవేస్తున్న ఈఓ భాస్కర్‌రావు



రామన్నపేట : ఎంపీడీఓ కార్యాలయంలో..



బీబీనగర్: ఎంపీడీఓ కార్యాలయంలో..



మోత్కూర్ : తహసీల్దార్ కార్యాలయంలో..



ఆత్మకూరు(ఎం) : బీఆర్‌ఎస్ కార్యాలయంలో..



సంస్థాన్ నారాయణపురం : జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బీజేపీ నాయకులు



గుండాల : జాతీయ జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ తాండ్ర అమరావతి



భూదాన్‌పోచంపల్లి : జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



భువనగిరి రూరల్ : తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



భువనగిరి టౌన్ : బీజేపీ కార్యాలయంలో..



బొమ్మలరామారం : తహసీల్దార్ కార్యాలయంలో..



వలిగొండ : తహసీల్దార్ కార్యాలయంలో..



చౌటుప్పల్ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



యాదగిరిగుట్ట: సీపీఐ కార్యాలయంలో..



భువనగిరి టౌన్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



రాజాపేట : తహసీల్దార్ కార్యాలయంలో ..



చౌటుప్పల్ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి



సంస్థాన్ నారాయణపురంలో..



భూదాన్‌పోచంపల్లి : జెండావిష్కరణ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మోత్కూర్ : మున్సిపల్ కార్యాలయంలో ..



మోటకొండూర్: తహసీల్దార్ కార్యాలయంలో..

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలి

మోత్కూర్ : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిట్టా రాములు అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ మోత్కూర్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ నాయకులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేది సీపీఐనే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనర్సయ్య , చాపల అంజయ్య, పుల్కరం మల్లేష్ , జంగ నరసయ్య, పెండ వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి, వల్లపు అంతయ్య, గొలుసుల యాదగిరి, కన్నయ్య, రాములు, నర్సయ్య పాల్గొన్నారు.

సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు(ఎం): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, డైరెక్టర్‌లు తండ నర్సింహ, నోముల వెంకట్‌రెడ్డి, ఎగ్గిరి యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, గుండెగాని అయిలయ్య, తొండల అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలకు సన్మానం

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదివారం తెలంగాణ హోమియోపతి డాక్టర్స్ అసోసియోషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివప్రసాద్ కలిశారు. మలిదశలో ప్రాణత్యాగం చేసిన గ్రామానికి చెందిన బోయ శ్రీధర్, పల్సం లోకేష్ కుటుంబసభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, ఆగయ్య, శేఖర్, సంతోష్, భిక్షం, మహేష్, బుచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

సంతోష్‌నాయక్‌కు..

భువనగిరి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు, మలి దశ ఉద్యమనాయకుడు భూక్య సంతోష్ నాయక్‌ను ఆదివారం భువనగిరి డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డెవలప్‌మెంట్ ఫోరం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

బ్రహ్మచారి కుటుంబాన్ని ఆదుకోవాలి

భువనగిరిటౌన్ : వడదెబ్బతో మృతి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు మారోజు బ్రహ్మచారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. ఆదివారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, ఏశాల అశోక్, పుట్ట రమేష్, అభిలాష్, కోట శంకర్, నర్సయ్య ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోటకొండూర్: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మోటకొండూర్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని మాసన విద్యామందిర్ 2003–04వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, నిమ్మ శేఖర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2009–10 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూల నాగయ్య, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, అనురాధ, పద్మిని తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజాపేట : మండలంలోని రేణికుంట పరిధిలో నూతనంగా నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం ఇతర జిల్లాలకు చెందిన పలువురు భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ నుంచి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తే ఇతర జిల్లాల నుండి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

రామన్నపేట : విద్యుదాదాఘాతానికి దా గుర్రై గేదె మృతిచెందిన సంఘటన ఆదివారం మండలంలోని దుబ్బాక గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుండాల సోమయ్యకు చెందిన గేదె గ్రామ శివారులో ఓ రైతుకు చెందిన పొలంలో మేస్తుండగా సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు తగలడంతో గేదె అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ లక్ష రూపాయల ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

ఉరుములు మెరుపులు.. ఈదురు గాలులు

భువనగిరి : భువనగిరి పట్టణంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. స్థానిక హుస్నాబాద్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వెనుక బాగంలో ఉన్న కొబ్బరి చెట్లపై పిడుగు పడడంతో చెట్టు మొదలలో మంట లు చెలరేగాయి. వారం రోజుల నుంచి ఎండ తీవ్రత, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న జనం వా తావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు.

భువనగిరి రూరల్ : మండలవ్యాప్తంగా ఆదివారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో చెట్లు నేలకొరిగాయి.. విద్యుత్ స్తంభాలు కూలాయి.

మోత్కూరు : మండలంలో ఆదివారం రాత్రి ఈదురు గాలులు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని వడ్డెర కాలనీలో ఉన్న వాటర్ ట్యాంక్ రైలింగ్ పూర్తిగా దెబ్బ తిని ప్రమాదకరంగా మారింది. హనుమాన్ గుడి వద్ద ఉన్న రావిచెట్టు విరిగిపడి పక్కనే ఉన్న ఇంటి పైకప్పులపై పడింది. పట్టణంలోని పలుచోట్ల భారీ వృక్షాల చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి.

రామన్నపేట : మండలంలోని బాచుప్పల, సూరారం, ఎన్నారం తుర్కపల్లి గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులు బీభత్సం



భువనగిరిరూరల్ : కూలిన విద్యుత్ స్తంభం

సృష్టించాయి. ఈదురుగాలులకు చెట్లు విరిగి పడడంతోపాటు విద్యుత్‌స్తంబాలు నేలకొరిగాయి. బాచుప్పల శివారులో జినుకల శ్రీశైలంకు చెందిన కోళ్లఫారం షెడ్డు పూర్తిగా నేలమట్టమైంది. షెడ్డులో కోడిపిల్లలు చనిపోయాయి. రేకులు, ఫర్నీచర్ ధ్వంసమయ్యాయి

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది. ఈదురుగాలులకు గ్రామంలోని ఎస్సీ కాలనీలో జంగిలి కొండల్ ఇంటి పైకప్పు రేకులు కొట్టుకుపోయాయి.

వలిగొండ : మండలవ్యాప్తంగా ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ప్రొద్దటూరుకు చెందిన పెద్దబోయిన ఇస్తారి కి చెందిన రేకుల ఇంటి పైకప్పు రేకులు లేచిపోయి ధ్వంసమయ్యాయి.



రాజాపేట : చల్లూరులో ఈదురుగాలులకు ధ్వంసమైన ఇంటి కప్పు



రామన్నపేట : బాచుప్పలలో కోళ్లఫారం షెడ్డు కూలడంతో చనిపోయిన కోళ్లు

బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు

భువనగిరి : మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ప్రిన్స్‌చౌరస్తా వద్ద స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్‌రెడ్డి, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, అజీమొద్దీన్,పాండు, నయిమొద్దీన్, సురేష్, సుభాష్, భిక్షపతి, నాగారం సూరజ్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపొందడంపా హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో స్వీట్లు పంపిణీ



భువనగిరి : టపాసులు కాల్చి నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, ఎంపీటీసీ పల్సం రమేష్, మోటే నర్సింహ, కొమురెల్లి సంజీవరెడ్డి, డేగల పాండు, సుర కంటి లక్ష్మారెడ్డి, పోలేపాక భిక్షపతి, సత్యనారాయణ, బల్గూరి నరేష్ రెడ్డి, ఈతాప నరసింహ,పల్లెర్ల రామచంద్రం,మోతే సాంబ, మోతే వెంకటేశం,నాగేల్లి యాదగిరి పాల్గొన్నారు.

గ్రామ శాఖల అనుమతి లేకుండా పార్టీలో చేరొద్దు

మోత్కూర్ : గ్రామ శాఖల అనుమతి లేకుండా పార్టీలో చేరొద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పలు పార్టీల నాయకులు గ్రామ శాఖల అనుమతి లేకుండా నేరుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. అలాంటి వారికి కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గుర్తింపు, ప్రాధాన్యత ఉండబోదన్నారు. గ్రామ శాఖలతో చర్చలు జరిపి పార్టీలో చేరాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి , రాచకొండ బాలరాజు గౌడ్, బద్దం నాగార్జున రెడ్డి , పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బుంగపట్ల యాకయ్య, సురేష్, జనార్దన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.